News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :320 | ఖమ్మం | శనివారం,డిసెంబర్ 30, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# బ్యారేజీని ముంచినవారిపై న్యాయవిచారణ చేయిస్తాం



- ప్రజాధనంతో కట్టే డ్యామ్‌ల నాణ్యత పట్టించుకోరా?
- అంత ప్రమాదం జరిగినా గత సీఎం మౌనమేల?
- రూ.వెయ్యి కోట్ల మోటార్లకు 4వేల కోట్లు చెల్లించారు
- బీఆర్ఎస్ ప్రభుత్వ పాపాలు.. రాష్ట్ర ప్రజలకు శాపాలు
- కాళేశ్వరం కంటే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఉత్తమం
- రాజకీయ లబ్ధి కోసమే మార్చి.. వ్యయాన్ని పెంచేశారు
- అన్నారం, సుందిళ్ల కూడా ప్రమాదంలో ఉన్నాయి
- ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును వినియోగంలోకి తెస్తాం
- పాలమూరు రంగారెడ్డి జాతీయహెూదాకు పోరాడతాం
- మేడిగడ్డ, అన్నారం బ్యారేజీ పనులను పరిశీలించిన
- ఐదుగురు మంత్రుల బృందం.. గత ప్రభుత్వంపై ఫైర్

సీకే న్యూస్ హైదరాబాద్ : మేడిగడ్డ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై మంత్రులు ధ్వజమె త్తారు. కాళేశ్వరం అవకవతవకలపై న్యాయవిచారణ చేపడతామని.. ప్రాజెక్ట్ డిజైన్‌లో లోపాలు, కుట్రలను బయటపెడతామని హెచ్చరించారు. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మరో నలుగురు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే వివేక్, నీటిపారుదల శాఖకు చెందిన రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు తదితరులతో కూడిన బృందం.. భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని శుక్రవారం పరిశీలించింది. ప్రజల సొమ్ముతో ప్రాజెక్టులు నిర్మించేటప్పుడు పనుల నాణ్యత గురించి గత పాలకులకు పట్టలేదని.. రూ.వేల కోట్ల అప్పులు తీసుకొచ్చి నీళ్లపాలు చేశారని ఈ సందర్భంగా మంత్రులు మండిపడ్డారు. ప్రాజెక్టు నిర్మాణంలో సాంకేతిక లోపాలు, నాణ్యత సమస్యలు ఉన్నాయని తెలిసినా గత ప్రభుత్వ పెద్దలు నోరు మెదపలేదని ధ్వజమెత్తారు. జరిగిన నష్టాన్ని నిర్మాణ సంస్థతోనే భర్తీ చేయించాలని వారు అభిప్రాయపడ్డారు. తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేసిన పాపాలు ప్రజలకు శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉత్తమ్ వెల్లడించారు. కాగా.. ప్రాజెక్టు పరిశీలనకు వచ్చిన మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మత్తు మొదలైన అంశాలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

**నిజాలు ప్రజలకు తెలియాలి**

కాళేశ్వరం విషయంలో తమ అనుమానాలు నిజమయ్యాయని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.38 వేల కోట్లతో 16.4 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల డిజైన్‌ను బీఆర్ఎస్ సర్కారు రాజకీయ లబ్ధి కోసమే మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. ప్రాణహిత ప్రాజెక్టుకు అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.11 వేల కోట్ల ఖర్చు చేసిందని గుర్తుచేశారు. కానీ, రాష్ట్రం ఏర్పడ్డాక వచ్చిన కొత్త ప్రభుత్వం ప్రాజెక్టును మేడిగడ్డ వద్దకు మార్చిందని ధ్వజమెత్తారు. రూ.80 వేల కోట్లతో కాళేశ్వరం నిర్మాణానికి సీడబ్ల్యూసీ అనుమతులు ఇస్తే, వ్యయాన్ని రూ.1.27 లక్షల కోట్లకు పెంచిందని.. ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటి వరకూ రూ.95 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 97వేల ఎకరాల ఆయకట్టుకు మాత్రమే సాగునీరు అందించిందని దుయ్యబట్టారు. అవసరం లేకున్నా మూడో టీఎంసీకి సుమారు రూ.33వేల కోట్లు వెచ్చించారని మంత్రి ఆరోపించారు. ఇంత ప్రమాదం జరిగితే కనీసం ఆనాటి సీఎం, సంబంధిత మంత్రి నోరు మెదపలేదని.. అసలు సమీక్ష చేసిన దాఖలాలే లేవని మండిపడ్డారు. మేడిగడ్డకు మాత్రమే కాక.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు కూడా నష్టం జరిగిందని, వాటిని పరిశీలిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు.

వివరాలు 2లో..



## ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటుదాం

### అన్ని పథకాలకూ దరఖాస్తు చేయించండి

### బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన కేటీఆర్

సీకే న్యూస్ హైదరాబాద్ : ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటుదామని, కొత్త సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో పనిచేద్దామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పార్టీ నేతలతో అన్నారు. శుక్రవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయ భవనంలో బీఆర్ఎసకు చెందిన మునిసిపల్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఉందామని, కౌన్సిలర్లు అందరూ జనంలో ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలుచేసే వరకు, ఫథకాలు అందరికీ చేరేవరకు పోరాడుదామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరితో అన్ని పథకాలకు దరఖాస్తు

వివరాలు 2లో..

## పొగ మంచు వల్ల విమానాల దారి మళ్లింపు



సీకే న్యూస్ హైదరాబాద్ : దట్టమైన పొగమంచు కారణంగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పలు జాతీయ, అంతర్జాతీయ విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. శుక్రవారం జీఎంఆర్ అధికారులు నాలుగు విమానాలను దారి

వివరాలు 2లో..

## ప్రభుత్వ లాంఛనాలతో విజయకాంత్ అంత్యక్రియలు పూర్తి



### తీవ్ర అనారోగ్యంతో విజయకాంత్ కన్నుమూత

### నేడు చెన్నైలోని డీఎండీకే కేంద్ర కార్యాలయం వద్ద అంత్యక్రియలు

### కెప్టెన్ కు కడసారి నివాళులు అర్పించిన రాజకీయ నేతలు, ప్రముఖులు

### అంతిమయాత్రలో మార్మోగిన "లాంగ్ లివ్ కెప్టెన్" నినాదాలు

సీకే న్యూస్ హైదరాబాద్ :తమిళ ప్రజలు ముద్దుగా 'కెప్టెన్' అని పిలుచుకునే సీనియర్ నటుడు, డీఎండీకే పార్టీ వ్యవస్థాపకుడు విజయకాంత్ అంత్యక్రియలు చెన్నైలో ముగిశాయి. ఆయనకు పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో కోయంబేడులోని డీఎండీకే పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద అంత్యక్రియలు నిర్వహించారు. గౌరవసూచకంగా 72 తుపాకులను గాల్లోకి పేల్చి వందనం సమర్పించారు. ఈ మధ్యాహ్నం వేలాదిమంది అభిమానులు, పార్టీ కార్యకర్తలు

వివరాలు 2లో..

## తెలంగాణలో నేరాలు పెరిగినయ్



- తెలంగాణ నేర వార్షిక నివేదికను విడుదల చేసిన డీజీపీ రవి గుప్తా
- గత ఏడాదితో పోలిస్తే నేరాలు 8.97 శాతం పెరిగినట్లు వెల్లడి
- ఈ ఏడాది మొత్తం 2,13,121 కేసులు నమోదు చేశామన్న డీజీపీ
- సైబర్ నేరాలు 17.59 శాతం పెరిగినట్లు వెల్లడి

వివరాలు 2లో..

## లైబీరియాలో ఘోర ప్రమాదం... లీకవుతున్న పెట్రోల్ కోసం వెళ్లి 40 మంది దుర్మరణం

### టొటోటా పట్టణం వద్ద ఘటన

### రోడ్డు పక్కన బోల్తా పడిన చమురు ట్యాంకర్

### పెట్రోల్ పట్టుకునేందుకు ఎగబడిన స్థానికులు

### ఒక్కసారిగా పేలిపోయిన ట్యాంకర్

వివరాలు 2లో..



సీకే న్యూస్ హైదరాబాద్ :ఆఫ్రికా దేశం లైబీరి యాలో ఘోర ప్ర మాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కన బోల్తా పడి న ఓ చమురు ట్యాంకర్ నుంచి పె ట్రోల్ లీకవుతుం డడంతో, ఆ పెట్రోల్ ను క్యాన్లలో పట్టుకునేం దుకు వెళ్లిన 40 మంది మృత్యువాతపడ్డారు. 80 మందికి పైగా గాయపడినట్టు భావిస్తున్నారు. స్థానికులు పెట్రోల్ పట్టుకుంటున్న సమయంలో ట్యాంకర్ ఒక్కసారిగా పేలడంతో భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరిగింది

## వచ్చే ఐదేళ్లలో 50 నిఘా ఉపగ్రహాలు... చీమ చిటుక్కుమన్నా పసిగట్టనున్న భారత్!

### భౌగోళిక నిఘా వ్యవస్థను బలోపేతం చేయనున్న భారత్

### కీలక కార్యాచరణ రూపొందిస్తున్న ఇస్రో

### భారీ సంఖ్యలో నిఘా ఉపగ్రహాల మోహరింపుకు సన్నాహాలు



సీకే న్యూస్ హైదరాబాద్ : :ఓ దేశ భద్రతలో నిఘా ఎంతో కీలకపాత్ర పోషిస్తుంది. సరైన నిఘా వ్యవస్థలు లేకపోతే పొంచి ఉన్న ముప్పులను పసిగట్టడం కష్టసాధ్యమవుతుంది. అందుకే ఈ అంశానికి భారత కేంద్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తోంది. గత కొన్నాళ్లుగా జరిగిన ఘటనల నేపథ్యంలో... పొరుగునే ఉన్న చైనా, పాకిస్థాన్ లపై ఎప్పుడూ ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అందుకు అంతరిక్ష నిఘా కీలకం కానుందని భావిస్తోంది. ఈ క్రమంలో, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో రానున్న కాలంలో భారీ సంఖ్యలో నిఘా ఉపగ్రహాలను రోదసిలో ప్రవేశపెట్టనుంది. దీనిపై ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ స్పందించారు. ముంబయిలో ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ....

వివరాలు 2లో..

## విద్యుత్ కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

### సింగరేణి అధికారులకు మల్లు భట్టి ఆదేశాలు



- వేసవిలోనూ విద్యుత్ కొరత తలెత్తకుండా చూడాలన్న మంత్రి
- బొగ్గు ఉత్పత్తిని పెంచి థర్మల్ పవర్ కేంద్రాలకు సరఫరా చేయాలని ఆదేశాలు
- ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్‌లో ఉత్పత్తికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచన
- నైనీ బ్లాక్ కోసం కేంద్రం, ఒడిశా ప్రభుత్వంతో చర్చించాలని సూచన

వివరాలు 2లో..

# బ్యారేజీని ముంచినవారిపై న్యాయవిచారణ చేయిస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు.. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవకతవకల పై న్యాయ విచారణ చేపడతామన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరానికి జాతీయ హోదా సాధించడంలో విఫలమైందని, ప్రస్తుతం పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించే దిశగా కేంద్రంతో చర్చలు జరుపుతున్నామని.. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని ఉత్తమ్ పేర్కొన్నారు.

**బాధ్యత ఎవరిది?**

ఇంతపెద్ద మొత్తంలో ప్రజాధనం వ్యయం చేసినా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిరుపయోగంగా మారడం వెనుక బాధ్యత ఎవరిదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన సమయంలో.. బాంబు పేలుడు వల్లే అలా జరిగిందంటూ ప్రజల దృష్టిని మళ్లించేందుకు అధికారులు ప్రయత్నించారని ఆయన మండిపడ్డారు. 10 టీఎంసీల నీళు న్న బ్యారేజీలో బాంబు ఎలా పెడతారని ఆయన ప్రశ్నించారు. బ్యాక్ వాటర్ సమస్యను పరిష్కరించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఎన్ని నీళ్లు ఇచ్చారు. ఎన్ని ఎకరాలు పారింది. ఎంత కరెంట్ బిల్లు వచ్చిందని పొన్నం నిలదీశారు. కాగా.. ఈఎన్‌సీ మురళీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం మంత్రుల బృందం మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ప్రదేశాన్ని పరిశీలించారు. "ఒక్క పిల్లరే కుంగిందా? మిగతావాటిలో ఎన్ని పిల్లర్లపై దాని ప్రభావం పడి ఉంటుంది?" అని ఇంజనీర్లను ప్రశ్నించారు. కాఫర్ డ్యామ్ నిర్మాణం అనంతరం.. పిల్లర్లను పరిశీలించాకే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని అధికారులు వివరించారు. మేడిగడ్డ నుంచి 4.30 గంటలకు మంత్రుల బృందం అన్నారం బ్యారేజీ వద్దకు బయల్దేరి అక్కడ 46వ గేటు వద్ద పరిశీలించింది. సాయంత్రం 5.18 గంటలకు హైదరాబాద్‌కు తిరుగుప్రయాణమైంది.

**అన్నీ అసెంబుల్డ్ మోటార్లే**

తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టు కట్టి ఉంటే తెలంగాణకు గ్రావిటీ ద్వారా సాగునీరు వచ్చి ఎంతో లాభం జరిగేదని.. కానీ, గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల రాష్ట్రానికి నష్టం జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధ్వజమెత్తారు. పంపు హౌస్‌లలో నాణ్యత లేని మోటర్లును బిగించారని మండిపడ్డారు. "అవసరం లేకున్నా మూడోటీఎంసీ పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుకు వాడిన మోటార్లు మొత్తం అసెంబుల్డ్ మోటార్లు. రూ.వెయ్యికోట్ల విలువ చేసే ఒక్కో మోటార్‌కూ రూ.4 వేల కోట్ల బిల్లు చెల్లించారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా కు సాగునీరందించే ప్రాజెక్టులను చిన్న చూపు చూశారని కోమటిరెడ్డి ఆరోపించారు.

**ముంపు రైతులకు న్యాయం**

కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో మంథని, చెన్నూరు నియోజకవర్గాల్లోని వేలాది ఎకరాల రైతులు పంట నష్టపోతున్నారని, దీనిపై దృష్టి సారించి రైతులకు న్యాయం చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ప్రజాధనంతో నిర్మించిన ఈ ప్రాజెక్టులో ఏం జరిగిందో ప్రజలకు తెలియాల్సి ఉందని.. రాష్ట్ర సంపదను సక్రమంగా వినియోగించాలనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణం జరిగిన భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలకు చుక్క నీరు కూడా రావడం లేదని, రైతులు భూములను త్యాగం చేసి సాగునీటికి నోచుకోవడం లేదని.. ఆయా జిల్లాల రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**టెండర్లపై ఆసక్తి.. నాణ్యతపై ఏదీ?**

ప్రాజెక్టు టెండర్లలో చూపిన ఆసక్తి, ఉత్సాహం భద్రతపై, పనుల నాణ్యతపై, మరమ్మతులపై ఎందుకు చూపలేదో గత పాలకులకే తెలియాలని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. మేడిగడ్డ బ్యారేజీలో సమస్య ఉందని, మరమ్మతులు చేపట్టాలని 2022 ఏప్రిల్ 28నే అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని.. అప్పుడే మరమ్మతులు చేసి ఉంటే ఈ సమస్య ఏర్పడేది కాదని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో ప్రమాణాలను పాటించకపోవడం వల్లనే ఈ దుస్థితి కలిగిందన్నారు.రూ.95 వేల కోట్లు ఖర్చు పెట్టి కేవలం 50 టీఎంసీల నీరు ఎత్తిపోశారని నిప్పులు చెరిగారు. "వరదలు వచ్చినప్పుడు స్టాప్ లాక్ గేట్లు ఎందుకు పని చేయలేదు? పని చేయకపోతే అందుకు సంబంధించిన అధికారుల మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్యామ్ నిర్మాణానికి సంబంధించిన ఫైనల్ బిల్లు ఇచ్చారా? డ్యామ్‌కు జరిగిన నష్టాన్ని ఏజెన్సీతో పని చేయించి పూడుస్తారా?" అని ప్రశ్నల వర్షం కురిపించారు.

# ప్రభుత్వ లాంఛనాలతో విజయకాంత్ అంత్యక్రియలు పూర్తి

- మొదటి పేజీ తరువాయి

తరలిరాగా, విజయకాంత్ అంతిమయాత్ర ఐలాండ్ గార్డెన్స్ నుంచి ప్రారంభమైంది. 12 కిలోమీటర్ల పాటు ఈ యాత్ర సాగింది. అంతిమయాత్రలో "లాంగ్ లివ్ కెప్టెన్" అనే నినాదాలు మార్మోగాయి. విజయకాంత్ భౌతికకాయాన్ని ఉంచిన వాహనంపై ఆయన భార్య ప్రేమలత, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, విజయకాంత్ అంత్యక్రియలు నిర్వహించిన డీఎండీకే పార్టీ ఆఫీసు ప్రాంగణంలోకి ప్రజలను ఎవరినీ అనుమతించలేదు. కేవలం విజయకాంత్ కుటుంబ సభ్యులు, వీఐపీలను మాత్రమే లోపలికి వెళ్లేందుకు అనుమతించారు. ప్రజలు తమ ప్రియతమ కెప్టెన్ అంత్యక్రియలను వీక్షించేందుకు వీలుగా, ఆఫీసు వెలుపల భారీ టెలివిజన్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. విజయకాంత్ భౌతికకాయానికి తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, అన్నాడీఎంకే నేతలు, ఇతర రాజకీయవేత్తలు పుష్పాంజలి ఘటించారు. అంతకుముందు, ఐలాండ్ గ్రౌండ్స్ వద్ద విజయకాంత్ కు ప్రముఖులు కడసారి వీడ్కోలు పలికారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, నటులు రజనీకాంత్, కమల్ హాసన్, ప్రభు, పార్తిబన్, ఖుష్బూ తదితరులు విజయకాంత్ కు నివాళులు అర్పించారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడిన విజయకాంత్, కరోనా బారినపడడంతో కోలుకోలేకపోయారు. చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న తుదిశ్వాస విడిచారు. విజయకాంత్ మృతితో తమిళనాట విషాద వాతావరణం నెలకొంది.

# తెలంగాణలో నేరాలు పెరిగినయ్

హైదరాబాద్ :తెలంగాణలో 2022తో పోలిస్తే ప్రస్తుత సంవత్సరం 8.97 శాతం నేరాలు పెరి గాయని డీజీపీ రవిగుప్తా వెల్లడించారు. ఆయన శుక్రవారం వార్షిక నివేదికను విడుదల చేశారు. ౧

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఏడాది 2,13,121 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. సైబర్ నేరాలు గత ఏడాదితో పోలిస్తే 17.59 శాతం పెరిగాయన్నారు. 1,108 జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. ఐపీసీ సెక్షన్ కింద 1,38,312 కేసులు నమోదయ్యాయని తెలిపారు. 73 అత్యాచార కేసులలో 84 మందికి జీవిత ఖైదు శిక్ష పడినట్లు తెలిపారు. 2023లో రాష్ట్రంలో 1,360 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని, గత ఏడాదితో పోలిస్తే ఇవి 15.6 శాతం అధికమన్నారు. 2,52,60 కిలోల గంజాయి, 1,240 గంజాయి మొక్కలను సీజ్ చేసి.. 2583 మందిని అరెస్ట్ చేశామన్నారు. 1,877 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయన్నారు. డ్రగ్స్ నియంత్రణకు యాంటి నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 59 డ్రగ్స్ కేసుల్లో 182 మందిని అరెస్ట్ చేశామన్నారు. 175 మంది రిపీటెడ్ డ్రగ్ ఫెడ్లర్స్‌పై పీడీ యాక్ట్ నమోదు చేశామని, 12 మంది ఫారెన్ అఫెండర్స్‌ను అరెస్ట్ చేశామన్నారు.

# విద్యుత్ కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో విద్యుత్ కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. శుక్రవారం సింగరేణి సంస్థ పనితీరుపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. సింగరేణి గనులు, విద్యుత్ ప్రాజెక్టులు, బొగ్గు ఉత్పత్తి, రవాణా, మార్కెటింగ్, సంస్థ ఆర్థిక స్థితిగతులు, వర్క్ ఫోర్స్ తదితర అంశాలపై అధికారులు.. మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మల్లు భట్టి మాట్లాడుతూ... వేసవి కాలంలో విద్యుత్ కొరత తలెత్తకుండా బొగ్గు ఉత్పత్తిని పెంచి థర్మల్ పవర్ కేంద్రాలకు నిరంతరం సరఫరా చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్‌లో ఉత్పత్తికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాక్‌లో ఉత్పత్తిని ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వంతో చర్చించాలని సూచించారు. తద్వారా విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. బొగ్గు గనులను వేలం వేయడాన్ని కార్మికులు వ్యతిరేకిస్తున్నారని.. కాబట్టి సంస్థకు మేలు జరిగేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై చర్చ జరిగింది. అలాగే సింగరేణి విస్తరణలో భాగంగా బొగ్గు మైనింగ్‌తో పాటు ఇతర ఖనిజాల అన్వేషణ ప్రణాళికలపై మల్లు భట్టి... అధికారుల నుంచి ఆరా తీశారు.

## వచ్చే ఐదేళ్లలో 50 నిఘా ఉపగ్రహాలు... చీమ చిటుక్కుమన్నా పసిగట్టనున్న భారత్!

- మొదటి పేజీ తరువాయి

భారత్ బలమైన దేశంగా ఎదగాలంటే ఉపగ్రహ సాధన సంపత్తి కూడా పెరగాలని, ఇప్పుడున్న ఉపగ్రహ వ్యవస్థల కంటే 10 రెట్లు అధికంగా ఉండాలని స్పష్టం చేశారు. దీనికోసమే రాబోయే ఐదేళ్లలో 50 నిఘా ఉపగ్రహాలను రోదసిలో ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. భౌగోళిక నిఘా సమాచార సేకరణే ఈ ఉపగ్రహాల ప్రయోగం వెనుక ముఖ్య ఉద్దేశమని వివరించారు. తన చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకోగల సామర్థ్యం ఉండడమే ఓ దేశం బలాన్ని చాటుతుందని సోమనాథ్ అభిప్రాయపడ్డారు. అంతరిక్షంలో భారీ సంఖ్యలో నిఘా ఉపగ్రహాలను మోహరించడం ద్వారా రానున్న కాలంలో భారత భౌగోళిక నిఘా సామర్థ్యం ఇనుమడిస్తుందని, తద్వారా దేశానికి ఎదురయ్యే ముప్పు శాతాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.తాము ప్రయోగించే ఉపగ్రహాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్నవని, సైనిక బలగాల కదలికలను పసిగట్టడం, వేల కిలోమీటర్ల విస్తీర్ణంలో అత్యంత స్పష్టతతో ఛాయాచిత్రాలను అందించే సామర్థ్యం వాటి సొంతం అని ఇస్రో చైర్మన్ సోమనాథ్ వివరించారు.

## లైబీరియాలో ఘోర ప్రమాదం... లీకవుతున్న పెట్రోల్ కోసం వెళ్లి 40 మంది దుర్మరణం

- మొదటి పేజీ తరువాయి

. ఏం జరుగుతోందో తెలుసుకునేలోపే కాలిబూడిదయ్యారు. లైబీరియాలోని టొటోటా పట్టణం వద్ద ఈ దుర్ఘటన జరిగింది. భారీ సంఖ్యలో దుర్మరణం పాలవడంతో టొటోటా పట్టణంలో విషాదం నెలకొంది.

## పొగ మంచు వల్ల విమానాల దారి మళ్లింపు

- మొదటి పేజీ తరువాయి

మళ్లించారు. షార్జా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రావాల్సిన జీఏ467 విమానాన్ని బెంగళూరుకు దారి మళ్లించారు. లండన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రావాల్సిన బ్రిటీష్ ఎయిర్‌వేస్ బీఏ 277 విమానాన్ని బెంగళూరుకు మళ్లించారు. బెంగళూరు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రావాల్సిన 6ఈ6923 విమానాన్ని చెన్నైకి దారి మళ్లించారు. అదేవిధంగా ముంబయి నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రావాల్సిన 6ఈ564 విమానాన్ని చెన్నైకి తరలించినట్లు అధికారులు తెలిపారు. గత నాలుగు రోజులుగా దట్టమైన మంచు కురుస్తుండడంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. విమాన సర్వీసులు ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. మరి కొద్ది రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని జీఎంఆర్ అధికారులు తెలిపారు.

## ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటుదాం

- మొదటి పేజీ తరువాయి

చేయించాలని సూచించారు. ప్రజలకు ఏ ఇబ్బంది ఉన్నా వెంటనే స్పందించాలన్నారు. తాను అందరికీ అందుబాటులో ఉంటానని, ఏదైనా సమస్య వస్తే నేరుగా వస్తానని చెప్పారు. కొత్త బస్సులు పెంచాలని, సిరిసిల్ల నేతన్నలకు బతుకమ్మ చీరలు ఇతర ఆర్డర్లు ఇవ్వాలని తీర్మానాలు చేయాలని ఆయన సూచించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తా: ఎమ్మెల్యేల కొనుగోలు కేసు నిందితుడి నందకుమార్ మరోసారి కీలక వ్యాఖ్యలు

### తనకు ప్రాణహాని ఉందని... న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరిన నందకుమార్

### ఈ కేసులో తనను కావాలని ఇరికించారని ఆవేదన

### ఫామ్ హౌస్‌లో ఏం జరిగిందనే విషయాన్ని త్వరలో బయటపెడతానని వెల్లడి



: తనకు ప్రాణహాని ఉందని... తనకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నందకుమార్ కోరారు. ఫామ్ హౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నందకుమార్ నిందితుడిగా ఉన్నాడు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో తనను కావాలని ఇరికించారని ఆరోపించారు. తనపై కక్షతోనే ఈ కేసులో ఇరికించారని.. తద్వారా తన వ్యాపారాన్ని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సింహయాజులును ప్రస్తుత బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ పరిచయం చేశారన్నారు. ఆ రోజు ఫామ్ హౌస్‌లో ఏం జరిగిందనే విషయాన్ని తాను త్వరలో బయటపెడతానన్నారు. పోలీసులు గతంలో తనపై అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని ఆరోపించారు. డ్రగ్స్ కేసులోనూ ఇరికించాలని చూశారన్నారు. తనకు ప్రాణహాని ఉందని... అందుకే న్యాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అర్థిస్తున్నానని తెలిపారు. త్వరలో తాను ముఖ్యమంత్రిని, డీజీపీ రవిగుప్తాను కలిసి అన్ని వివరాలు వెల్లడిస్తానన్నారు.

## ప్రజాపాలన అప్లికేషన్లు అమ్మేవారిపై చర్యలు తీసుకుంటాం: జీహెచ్ఎంసీ కమిషనర్

మీసేవ కేంద్రాల్లో ప్రజాపాలన అప్లికేషన్ ఫామ్ లను రూ. 60కి విక్రయిస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ నిన్న ఆరోపించిన సంగతి తెలిసిందే. వేలాది మంది ప్రజలు దరఖాస్తుల కోసం వస్తుంటే ఒక్కో మీసేవ సెంటర్ లో కేవలం వంద మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారని ఆయన మండిపడ్డారు. నెల రోజుల పాటు ప్రాజాపాలన కార్యక్రమాన్ని పొడిగించాలని డిమాండ్ చేశారు. అప్లికేషన్ ఫామ్స్ ను ఎక్కువ ధరకు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ స్పందించారు. అప్లికేషన్లను అమ్మేవారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. 5 గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులకు ఎలాంటి కొరత లేదని తెలిపారు. అప్లికేషన్ ఫామ్స్ ను ఉచితంగా ఇస్తామని చెప్పారు. పటాన్ చెరులో ఒక్కో అప్లికేషన్ ఫామ్ ను రూ. 20 చొప్పున అమ్మిన మీసేవ నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారని తెలిపారు.

## ఆరు గ్యారంటీల దరఖాస్తుల ఫారాలను ప్రారంభించిన సర్పంచ్ మారెళ్ళ మమత

- సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజాపాలనకు అన్నారుగూడెంలో సకల సౌకర్యాలు ఏర్పాటు



**ఖమ్మం జిల్లా తల్లాడ మండలం సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్ డిసెంబర్ 29:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీల దరఖాస్తులను శుక్రవారం అన్నారుగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 30వ తేదీన శనివారం ఉదయం 8 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ఆరు గ్యారంటీలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా గెలిచిన తక్షణమే అమలు చేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గ్రామంలో వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వైద్యం తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, యల్లంకి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, గుమ్మా వలరాజు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,** మణుగూరు మండలంలోని తోగ్గుడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాయం వెంకటేశ్వర్లు , అనంతరం ప్రజా పాలన గురించి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇల్లు పథకం, గృహ జ్యోతి పథకం, చేయూత పథకం

వివరాలను గ్రామస్తులకు వివరించారు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ విషయములో అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందుతాయాని ప్రజలకి ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఆరు పథకాలు వచ్చే విధంగా కార్యా చరణ రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేక ధన్యవాదలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని అదునుగా తీసుకొని అధికారులు కానీ ఇతరులు కానీ డబ్బు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడునీ ఘనంగా సన్మానించిన ఆర్థోపెడిక్ డాక్టర్ గురుతేజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,** ముంబైలో ఈనెల 21 నుంచి 25 వరకు జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకం సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు గాలి రామ్మోహన్ రావుని, పట్టణంలోనే ప్రముఖ మీమ్స్ హాస్పటల్ కు చెందిన ఆర్థోపెడిక్ డాక్టర్ గురుతేజ్ శుక్రవారం సిటీ స్టైల్ జిమ్ సెంటర్లో సిటీ స్టైల్ జిమ్ సభ్యుల సమక్షంలో ఘనంగా సాలువాతో సత్కరించి అభినందించారు . ఈ సందర్భంగా డాక్టర్ గురుతేజ మాట్లాడుతూ గాలి రామ్మోహన్ రావు ఇంటర్నేషనల్ పోటీలో కూడా వెళ్లి అక్కడ కూడా విజయం సాధించాలని తెలిపారు . అట్లానే ఆయనకు శిక్షణ ఇచ్చినటువంటి జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి నీ ప్రత్యేకంగా అభినందించారు . ఈ కార్యక్రమంలో నేషనల్ పవర్ లిఫ్టర్ ( మహంతి వెంకటకృష్ణాజీ ), గుగులోతు శోభ నాయక్, ( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ), ఓంశాంతి జ్యువెలర్స్ అధినేత పసగడ రాజేష్, మరియు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు ఈ కార్యక్రమంలో అభినందించారు.

# వర్ష భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి జూపల్లి





- హైద్రాబాద్ లోని ఫిర్జాది గూడ శ్రీ చైతన్య కాలేజీలో ఘటన
- బాడీని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలింపు
- బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మంత్రి
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి కొల్లాపూర్ :**హైద్రాబాద్ లోని ఫిర్జాది గూడ శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న కొల్లాపూర్ నియోజకవర్గం వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన వర్ష గురువారం అనుమానాస్పద స్థితిలో మరణించడం జరిగింది వర్ష డెడ్ బాడీని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గాంధీ హాస్పిటల్ కు వెళ్లి, మార్చురీలో వర్ష భౌతికకాయానికి నివాళులర్పించారు వర్ష తల్లిదండ్రులు బీరయ్య సాయిలీలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు విద్యార్థిని మృతిపై తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మంత్రి జూపల్లి ఆరా తీశారు అక్కడ ఉన్న పోలీస్ లను కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వీపనగండ్ల గ్రామ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చేగుంట లో.కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన దుబ్బాక నియోజకవర్గ.ఇంచార్జ్

**సీకే న్యూస్ చేగుంట. రిపోటర్ కొండి. శ్రీనివాస్.** చేగుంట మండల్ .కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాకాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఈరోజు నుంచే ప్రారంభించడం జరిగింది అన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినట్టుగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని అన్నారు. ప్రతి ఒక కాంగ్రెస్ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క సమస్యలు పరిష్కరించి వెంటనే వారికి కాంగ్రెస్ పార్టీ పథకాలను ఇంటింటికీ అందించాలని వారు కోరారు,



ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల్.జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, దుబ్బాక నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు నర్సిములు, ఫిషర్ అధ్యక్షులు సోమా వెంకటేష్,వివిధ గ్రామాల అధ్యక్షులు, సినియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ యూత్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, సర్పంచ్ భాస్కర్,బాల్ రెడ్డి, చిట్టా బోయిన వెంకటేష్, కషబోయిన శ్రీనివాస్.అగమయ..మహేష్ . మాదురి.రాజు. చాకలి.అశోక్ .పకిర్ నాయక్.. నర్సింలు .స్వామీ..కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ లో సత్తా చాటుతున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని.



భాగ్యశ్రీని అభినందించిన మాగంటి రమేష్ బాబు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అభ్యసిస్తున్న భాగ్య శ్రీ విద్యతో పాటు క్రికెట్లో కూడా సత్తా చాటి రాణిస్తుంది. తన బ్యాటింగ్ నైపుణ్యంతో జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచి తెలంగాణ స్టేట్ ఎస్జిఎఫ్ ఉమెన్స్ అండర్ 17 టీం కి సెలెక్ట్ అయినా భాగ్యశ్రీని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు కళాశాల ఆవరణలో శుక్రవారం నాడు అభినందించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న కలను గుర్తించి ప్రోత్సహిస్తే ఆ విద్యార్థులు తప్పక విజయం సాధిస్తారని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ లో విద్యను అభ్యసిస్తున్న భాగ్య శ్రీ క్రికెట్లో సత్తా చాటి భద్రాచలం డివిజన్ పేరుని రాష్ట్రవ్యాప్తంగా మారుమోగేలాగా చేసిందని కొనియాడారు. భాగ్యశ్రీ జీవితంలో మరెన్నో విజయాలు సాధించి సమాజంలో ప్రత్యేక గుర్తింపును పొందాలని ఆకాంక్షించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యుత్ తో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతిస్తూ ప్రోత్సహిస్తున్నామని గుర్తు చేశారు. గతంలో కూడా లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు అనేక రంగాలలో ప్రతిభను ఘనపరిచి భద్రాచలం ఏజెన్సీ పేరును రాష్ట్రవ్యాప్తంగా వినిపించేలాగా కృషి చేశారని అన్నారు. భాగ్య శ్రీ కి భవిష్యత్తులో అన్ని రకాలుగా లిటిల్ విద్యాసంస్థలు సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. భాగ్య శ్రీని క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తన తల్లిదండ్రులను రమేష్ బాబు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో భాగ్యశ్రీ తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఐ ఎన్ టి యు సి లో భారీ చేరికలు

- ఎమ్మెల్యే మట్ట రాగమయి, దయానంద్ దంపతుల సమక్షంలో.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సమక్షంలో శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కల్లూరు మండలం నాయకులు ప్రభాకర్ చౌదరి, పాప బత్తిని నగేష్, తురాబ్ అలీ ఆధ్వర్యంలో సత్తుపల్లి సబ్ డివిజన్ మిషన్ భగీరథ కార్మిక సోదరులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ అయినటువంటి ఐ ఎన్ టి యు సి యూనియన్ లో భారీగా చేరటం జరిగింది .ఈ యూనియన్ లో చేరిన వారు జంగం నరసింహ రావు, మేకల తిరుపతి రావు, బొల్లు సోమయ్య, షేక్ షబ్బీర్ అలీ, మేడు బాలాజీ, ఉబ్బన ప్రభాకర్, వెంకటేశ్వర రావు, శెట్టి దేవదాసు, కంచపోగు ఉపేంద్ర, మనోజ్ లక్ష్మణ్, కోటా సునీల్, కంబంపాటి ప్రశాంత్, మోదుగు వెంకటేశ్వర్లు, బొడ్డు వీరభద్రం, నాగరాజు, పాపారావు, చెన్నారావు, యానామాల వీరభద్రం, కోటా శ్యామ్, మనోజ్ రాము, మాతంగి వేణు, శ్రీను, ఉబ్బన రాజు, రాంబాబు, హరికృష్ణ, రాము కలరు.

## ఏఐటీయూసీ గెలుపుతో విజయోత్సవ సంబరాలు.

**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**సింగరేణిలో ఏఐటి యు సి గెలుపుతో కార్మికులు రెండో రోజు కిష్టారం సమంత కంపెనీలలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు .

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ బ్రాంచ్ నాయకులు భరణి సూర్య ప్రకాష్ లు పాల్గొని వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా కార్మిక వర్గం చాలా విజ్ఞత ప్రదర్శించి ఏఐటీయూసీకి పెద్ద మెజార్టీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు అమరవీరులు చూపించిన బాటలో త్యాగాల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ కార్మిక వర్గ పరిరక్షణ ధ్యేయంగా సింగరేణి రక్షణ ధ్యేయంగా పనిచేస్తామని సింగరేణి కార్మికుల హక్కులు చట్టాల రక్షణ కోసం ఎంతటి పోరాటాల కైనా సిద్ధమవుతామని వారు వివరించారు యాజమాన్య తొత్తు సంఘాలను మట్టిగరిపించి ఓటు వేసిన సింగరేణి కార్మిక వర్గానికి విప్లవ జే జేజేలు తెలిపారు .

ఈ కార్యక్రమంలో బి సుధాకర్ నాగేశ్వరరావు కిషోర్



శశికాంత్ శ్రీనివాస్ కృష్ణ యోబు ప్రసాద్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారంటీల దరఖాస్తుల ఫారాలను ప్రారంభించిన సర్పంచ్ మారెళ్ళ మమత

- సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజాపాలనకు అన్నారుగూడెంలో సకల సౌకర్యాలు ఏర్పాటు

**ఖమ్మం జిల్లా తల్లాడ మండలం సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్ డిసెంబర్ :29:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీల దరఖాస్తులను శుక్రవారం అన్నారుగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 30వ తేదీన శనివారం ఉదయం 8 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ఆరు గ్యారంటీలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా గెలిచిన తక్షణమే అమలు చేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గ్రామంలో వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వైద్యం తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, యల్లంకి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, గుమ్మా వలరాజు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన హుస్సేన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, అనంతారం (ఎస్టి కాలనీ) గ్రామానికి చెందిన పెద్ది సమ్మక్క (92)ఇటీవల మరణించగా, విషయం తెలుసుకొని వారి దశదిన కర్మలకు నిమిత్తం 25 కేజీల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోకాళ్ళ పాపా రావు , మండల నాయకులు దెంచనాల రాజేంద్ర ప్రసాద్,దొంతు మల్లయ్య,మల్లురి సందీప్,పూజారి వెంకన్న, అత్తే వెంకటేశ్వర్లు, బత్తిని రామారావు,అచ్చ సాంబయ్య, గుండేపు ఆదినారాయణ,పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా కామ్రేడ్ బరిగెల సాయిలు 5వ వర్ధంతి వేడుకలు.

- సింగరేణి కార్మిక ఉద్యమ నేత, త్యాగశీలి, పోరు బిడ్డ బరిగెల.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం పట్టణంలోని పోరాటాల గడ్డ పంజాబీ గడ్డ కు చెందిన కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ సిపిఐ ,ఎఐటియుసి రాష్ట్ర నాయకుడు, కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ కామ్రేడ్ బరిగెల సాయిలు గతించి ఐదు సంవత్సరాలు గడిచిన వారి ఉద్యమ స్ఫూర్తి కార్యకర్తల్లో నిగూఢమై ఉన్నదని కమ్యూనిస్టు అనే వ్యక్తి మరణించిన చిరస్థాయిగా చిరంజీవి లా జీవించి ఉంటే వీరులకు మరణం ఉండదని మనిషిగా బ్రతకడం గొప్పకాదని అది కమ్యూనిస్టుగా బ్రతికిన వాడికి మాత్రమే ఆ ఉన్నతమైన స్థానం లభిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బరిగెల యువజన నాయకుడిగా కమ్యూనిస్టు పార్టీ క్రియాశీల సభ్యుడిగా రాష్ట్ర స్థాయి కౌన్సిల్ సభ్యుడిగా కార్మిక వర్గానికి ఎనలేని కృషి చేసిన సాయిలు యూనియన్ కొమురయ్య, వంగా రాజేశ్వరరావు గార్ల ఉద్యమ స్ఫూర్తితో పార్టీకి ప్రజా సంఘాలకు దళిత ఉద్యమాలకు పూతమిచ్చిన సాయిలు లేని లోటు కమ్యూనిస్టు పార్టీకి తీరని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేసిన నాడు మాత్రమే అతనికి నిజమైన నివాళులర్పించి నట్లుగా అభిమానించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష మాట్లాడుతూ యువతరానికి కమ్యూనిస్టు భావాలతో ఆదర్శంగా నిలిచిన యోధులు బరిగెల సాయిలు అని వారి స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ , ఏఐటీయూసీ, దళిత సంఘాలు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు బందెల నరసయ్య, వంగ వెంకట్, గనిగల వీరస్వామి, వాసిరెడ్డి మురళి, బరిగెల సంపూర్ణ, కరీష రత్నకుమారి, పేయ్యాల రంగారావు, పాటి మోహన్రావు, ఎర్రబెల్లి శంకర్, దాట్ల శ్రావణ్, ఎస్.కె ఘాయుం, ఎస్.కె ఖయ్యూం,అశోక్ ,కుమార్ , దిలీప్,కత్తి రాజు, కుమ్మరి మధు,మర్రి గోపి, సందబోయిన శ్రీనివాస్, తదితరులు ఎండి ముస్తఫా,బట్టు నరేష్, జగ్గారావు, చంద్రయ్య, సామర్ల సమ్మయ్య, కొయ్యడ వెంకన్న, కొత్తూరు, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్,కూరగాయల శ్రీను,రఘు,తాడి వెంకట్రావు, కే. మదనయ్య, ఐ. శంకర్, కొత్తూరు రవి, జనగం రాజయ్య, మద్దెల విజయలక్ష్మి ,భాగ్య, షాహిన్ ,బరిగెల సాయిలు గారి కుటుంబ సభ్యులు బరిగెల సంపూర్ణ, బరిగెల ప్రవీణ్, బరిగెల భూపేష్ ,పద్మలత ,శ్రీలత ,హరీష్ కుమార్ ,సాయి లోకేష్ కుమార్, సాయి వర్ధిని, ముంజ శశికాంత్, సూదనాల లక్ష్మీనర్సు, సుధనల ప్రణీత్, మన్నెంపెల్లి నిఖిల్,అన్ని ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ రఫీ నీ పరామర్శించిన టి జేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్ ) డిసెంబర్ 29 :**భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, కిరణాలు తెలుగు దినపత్రిక విలేఖరి మహమ్మద్ రఫీ ఇటీవల బైక్ పై వెళుతుండగా ప్రమాదానికి గురయ్యారువిషయం తెలిసిన వెంటనే తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ మరియు జిల్లా కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్

,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న,జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య,జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల పథకాల స్వీకరణకు ఏడో వార్డులో ప్రజల నుండి స్పందన...



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 29 :**ఆలేరు పట్టణంలోని ఏడో వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన ఆరు గ్యారంటీల పథకాల స్వీకరణకు ప్రజల నుండిమంచి స్పందన రావడం జరిగింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ఐలయ్య పేద, మధ్యతరగతి అర్హులైన అర్హులైన ప్రజలకు ప్రభుత్వం తరఫున సహకారం అందించి వారి జీవనోపాధికి ఉపయోగపడాలని చేసే ఈ కార్యక్రమానికి వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అధికారులకు వారి అప్లికేషన్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డు ఇంచార్జ్ తాళ్లపల్లి మహేష్ పాల్గొని అప్లికేషన్ నమోదుకు ప్రజలకు సహకరించడం జరిగింది

## న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ శ్యామల సోమయ్య మృతి ఉద్యమానికి తీరని లోటు.

### సి.పి.ఐ(యం.ఎల్) న్యూడెమోక్రసీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**

అశ్వాపురం మండలం ముసలిమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని చింతకుంట గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ సీనియర్ నాయకులు కామ్రేడ్ శ్యామల సోమయ్య రాత్రి మృతి చెందాడు ఆయన భౌతికాయానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు కామ్రేడ్ వైయస్ రెడ్డి,సబ్ డివిజన్ నాయకులు బుద్రా లు జండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ శ్యామల సోమయ్య పోడు భూమిల కోసం ఆదివాసీల పట్టాల కోసం కరెంటు కోసం విద్య వైద్యం కోసం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ చేసిన పోరాటాలలో పాల్గొని తన వంతు పాత్ర పోషించాడని గ్రామ అభివృద్ధిలో కూడా తన పాత్ర మరువలేనిదని వారన్నారు. వలస ఆదివాసుల కోసం న్యూ డెమోక్రసీ చేసిన పోరాటాలలో తన పాత్ర మరువలేనిదని వారు కొనియాడారు. కామ్రేడ్ శ్యామల సమయ మృతి వారి కుటుంబానికి పార్టీకి తీరని లోటని వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సొడే లక్ష్మయ్య,చుక్కయ్య,కురసం రమేష్,మడివి జోగయ్య కుంజ నగేష్, వీరితోపాటు గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో. ఆరు గ్యారంటీ పథకాలను ప్రారంభించిన.

- గామ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి. గ్రామ సర్పంచి బొడ్డుపల్లి ఉమా కృష్ణ. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల వద్దకు ప్రజాపాలన అనే కార్యక్రమాన్ని. ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను ప్రారంభించినారు ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. ఈ దరఖాస్తు ఫారాలు ఆరో తారీకు వరకు ఇవ్వవచ్చునని హడావిడి తొందరపాటు వలన అప్లికేషన్లు తప్పుడు సమాచారం నింపవద్దని మాట్లాడినారు.




ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాలకవర్గము మండల నాయకులు అధికారులు జిల్లా అధికారులు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రైవేటీకర ముప్పు నుంచి సింగరేణిని రక్షించుకుంటాం.

- ఎన్నికల హామీల అమలు చేసేందుకు కృషి చేద్దాం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,** ప్రైవేటీకరణ ముప్పు నుంచి సింగరేణి సంస్థను పరిరక్షించు కునేందుకు కృషి చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం ఏరియాలోని జికె ఉపరితలగనిలో శుక్రవారం జరిగిన పిట్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. పోరాట చరిత్ర గల ఐటీయూసీకి సింగరేణి పరిరక్షణ భాద్యతలను కార్మికులు అప్పగించారని, ఈ భాద్యతను భాద్యతగా నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లు కార్మికులు ఎన్నో కష్టాలు అనుభవించారని, గత గుర్తింపు సంఘం కార్మికుల కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాలకోసం, ప్రభుత్వ ఖజానా నింపేందుకే పనిచేసిందని ఆరోపించారు. మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థను భ్రష్టు పట్టించారని,



అందుకు భిన్నంగా ఏఐటీయూసీ కార్మికుల ప్రయోజనాలకోసం అనునిత్యం పనిచేస్తుందని స్పష్టం చేశారు. కార్మిక చట్టాల అమలుకోసం, బొగ్గుగనుల ప్రైవేటీకరణ, వేలంపాటకు వ్యతిరేకంగా కార్మికోద్యమాలు నిర్మిస్తామని అన్నారు. కార్మికులకు ఏ ఆపద వచ్చినా ఏఐటీయూసీ కార్యాల తలుపుతట్టితే తీర్చేందుకు సిద్ధంగా ఉంటామని అన్నారు. సమావేశంలో వట్టికొండ మల్లికార్జున్ రావు, గానగళ్ల వీరాస్వామి, కత్తెర రాములు, సందెబోయిన శ్రీనివాస్, తిరుపతి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం గ్యారంటీ పథకాలు దరఖాస్తు స్వీకరణ

- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**సత్తుపల్లి మండల పరిధిలోని తాళ్లమడ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన అభయ హస్తం గ్యారంటీ పథకాలు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ప్రజలతో కలిసి పథకాల గురించి వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు 6 గ్యారంటీ పథకాలు అమలు పరిచే ప్రక్రియ చేపట్టినందుకు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తరుపున ధన్యవాదములు తెలిపారు.

ప్రజా పరిపాలన కార్యక్రమం లో ప్రజల నుండి దరఖాస్తు లు ఎటువంటి పక్ష పాతం లేకుండా చూడాలి అని, ప్రజలకు దరఖాస్తు లు పూర్తి చేసే ప్రక్రియ తెలియజేయ్యాలి అని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు అందరికి 6 గ్యారంటీ పథకాలు అమలు చెయ్యటమే మా ప్రభుత్వ లక్ష్యం అని , అర్హులు గల ప్రజలందరికి పథకాలు అందుతాయి అని అన్నారు.

ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ , ఏ ఓ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాక స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బైరి విశ్వనాథంకు ఘన సన్మానం........



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 29:**యాదాద్రి భువనగిరి జిల్లా,ఆలేరు మండలం,కొలనుపాక గ్రామంలో స్నేహ యూత్ అసోసియేషన్ 1987-19 88 క్లాస్మేమెట్ బ్యాచ్ ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రులు బైరి విశ్వనాథం కు ఉత్తమ రిపోర్టర్ గా అవార్డు అందుకోవడం హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కొలనుపాకలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ మిత్రులు మాట్లాడుతూ టి ఆర్ 9 యాజమాన్యం విశ్వనాథం సమాజానికి చేసిన సేవలను గుర్తించి ఉత్తమ రిపోర్టర్ గా అవార్డు ఇవ్వడం హర్షణీయమని అన్నారు. నిష్కలశముగా వార్తలను సేకరించి , ఎలాంటి ప్రభలోభాలకు లొంగకుండా మీడియా రంగంలో రాణించడం అభినందనీయమని అన్నారు. సమాజంలో ఉన్న సమస్యలను వెలికితీయాడంలో చిరుకైన పాత్ర పోషించారని అన్నారు. ఉత్తమ రిపోర్టర్ గా అవార్డు పొందడాన్ని అభినందిస్తూ స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బైరి విశ్వనాథం గౌడు ను సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ నా చిన్ననాటి మిత్రులు సన్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రతి ఒక్క మిత్రునికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉపాధ్యాయుల సంఘం గుండాల మండలం అధ్యక్షులు అనంతారం గ్రామం హైస్కూల్ హెడ్మాస్టర్ వంగవీర రఘు, మారుపాక రాజిరెడ్డి, నంగునూరు సురేష్, పరుష బంగారయ్య, అబ్బసాని శ్రీశైలం, ఎర్రగొల్ల నర్సింలు ,దూడల దశరథ, మోటే దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 29 :**యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య,ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,పలు శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.వివిధ శాఖల పై చర్చలు జరిగిన అనంతరం,ప్రజాప్రతినిధులు,అధికారులు,విప్ బీర్ల ఐలయ్యని ఘనంగా సన్మానించారు.వారుమాట్లాడుతూ.మండలంలో అన్ని శాఖలకు నిధులు కేటాయిస్తామని,పెండింగ్ పనులతో పాటు కొత్త పనులకు కూడా నిధులు మంజూరు చేయిస్తానన్నారు.2006 నుండి 13 వరకు సర్పంచులకు గౌరవం ఉండేదని,2014 తర్వాత సర్పంచులకు మర్యాద లేకుండా పోయిందన్నారు.గతంలో ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు ఇకపై జరగవన్నారు.పార్టీకలతీతంగా ప్రజాపాలన సాగుతుందని,ఆరు గ్యారంటీలు గడపగడపకు చేరేలా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ప్రజాపాలన లో ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు.గ్యారంటీలను ఇంప్లిమెంట్ చేస్తే భవిష్యత్తు బాగుంటదని,గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయబోమన్నారు.

## నెహ్రూ కప్ లో కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ జట్ల గెలుపు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 29,
భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్లో శుక్రవారం జరిగిన మ్యాచ్లో ల్లో న్యూ స్టార్ ( కొత్తగూడెం), బెస్ట్ క్రికెట్ అకాడమీ ( భద్రాచలం ), చెజింగ్ లేవన్ పాల్వంచ జట్లు గెలుపొందాయి.

ఉదయం జరిగిన మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్ ఆర్ లెవెన్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 87 పరుగులు చేశారు. జట్టులోని సుమంత్ ఆరు ఫోర్ లతో 36 పరుగులు సాధించాడు. 88 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన న్యూ స్టార్స్ జట్టు కేవలం పది ఓవర్ల లో మూడు వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసి విజయం సాధించారు. న్యూ స్టార్స్ జట్టు లోని యుగంధర్ 34 బంతుల్లో 5 సిక్స్ లు,3 ఫోర్ ల సాయంతో 50 పరుగులు సాధించాడు. నిశాంత్ 16 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్లో 50 యుగంధర్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రముఖ వ్యాపారవేత్త కే.ఎన్.ఆర్ మార్ట్ వ్యవస్థాపకులు నాగరాజు అందించారు.

మధ్యాహ్నం జరిగిన రెండో మ్యాచ్లో ఏ.ఎన్. సి లెవెన్ జట్టుపై బెస్ట్ క్రికెట్ అకాడమీ జట్టు గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఏ ఎన్ సి జట్టు 15 ఓవర్లలో 65 పరుగులు చేశారు. బెస్ట్ క్రికెట్ అకాడమీ కేవలం 10.3 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ జట్టులోని అమిగోత్ 38, ఆర్యన్ 11 పరుగులు సాధించారు. ఈ మ్యాచ్ లో మూడు వికెట్లు తీసిన నాగి కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఆర్.కె షాపింగ్ మాల్ వ్యవస్థాపకులు దొడ్డిపట్ల కోటేశ్వరరావు, బ్లడ్ డొనేషన్ సభ్యులు జిందా లు అందజేశారు.

మూడో మ్యాచ్లో ప్రతాప్ లెవెన్ జట్టుపై చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టు గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ప్రతాప్ లెవెన్ జట్టు 15 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 76 పరుగులు చేశారు. 77 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టు కేవలం 7.4 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. ఈ చెట్టులోని ఈశ్వర్ 19 బంతుల్లో 34 పరుగులు, ప్రవీణ్ 14 పరుగులు చేశారు. మేన్ ది మ్యాచ్ గా ఎంపికైన ఈశ్వర్ కు నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమళ్ళ బాలయోగి మెమెంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కన్వీనర్ ఎస్ కే సలీం, ట్రెజరర్ కుంచాల సదానందం, గౌరవ సలహాదారులు ఎస్కే అజీమ్, తిరుమలరావు, సహాయ కార్యదర్శులు బి.చందు,కావూరి గోపి, పాషా తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 31 తేదీ న ఆలేరు క్రీడా ప్రాంగణం లో జూనియర్ కబడ్డీ సెలక్షన్స్ నిర్వహణ......పూల నాగయ్య



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 29:యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 31 తేది న,(ఆదివారం) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు క్రీడా మైదానంలో ఉదయం 10 గంటలకు 49వ జూనియర్ బాల,బాలికల కబడ్డీ సెలక్షన్స్ నిర్వహించబడునని జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య తెలిపారు..ఇందులో పాల్గొను క్రీడాకారులు 20 సంవత్సరాల లోపు వారై, మరియు బాలురు 70 కిలోలు, బాలికలు 65 కిలోలు లోపు వారై ఉండాలి.ఇందు వెంట ఆధార్ కార్డు, జనన ధ్రువపత్రంతో తీసుకరావాలి.ఇందులో సెలెక్ట్ అయిన జట్లు జనవరి 11 నుండి 14 వరకు సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ పట్టణంలో జరుగు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారు.

## తెలంగాణలో ఆరు గ్యారెంటీ పథకాల వలన అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందుతారు.

- సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ తాపు రాములు. సుంకి శాల.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు 29. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈతాపు రాములు మాట్లాడుతూ.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి తెలంగాణలో ప్రజల నుండి విశేష స్పందన లభించిందని ఈ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాల వలన అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందుతారని.

తెలంగాణలో మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ప్రజలు సంతోషపడుతున్నారని.

గ్యారెంటీ సంక్షేమ పథకాలు నిజమైన నిరుపేదల కుటుంబాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని.గత ప్రభుత్వం నిరుపేదలను పట్టించుకోలేదు. ధనికులకు మాత్రమే గత ప్రభుత్వ మద్దతు పలికేదని. గత ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలలో విఫలమైందని ఆయన మాట్లాడినారు.

# ప్రజాపాలన దరఖాస్తులకు ఆదాయం, కమ్యూనిటీ సర్టిఫికెట్లు జత పరచాల్సిన అవసరం లేదు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,
ఆధార్ కార్డుల్లో ఆంధ్రప్రదేశ్ ఉన్నా మార్చడం, సవరణలు అవసరం లేదని, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్, ఒక పాస్ ఫోటో పెడితే సరిపోతుందని ఆమె చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో ఆంద్రప్రదేశ్, ఖమ్మం జిల్లా ఉంటే దరఖాస్తులు తీసుకోరని, ఆదాయం, కుల ధ్రువీకరణలు అడుగుతున్నారని వచ్చే పుకార్లను నమ్మొద్దని చెప్పారు. ఏదేని సలహాలు, సూచనలు. కొరకు ప్రజలు హెల్ప్ డెస్క్ లేదా రెవెన్యూ, ఎంపిడిఓ, ఎంపిఓ, గ్రామ కార్యదర్శి, అంగన్వాడీ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంగ సభ్యులను సంప్రదించాలని చెప్పారు. అసత్య ప్రచారాలు నమ్మొద్దని ఆమె స్పష్టం చేశారు. ఇతర వివరాలకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూము 08744-241950కు కార్యాలయ పని వేళల్లో ఫోన్ చేయాలని చెప్పారు.

ప్రజాపాలన రెండవ రోజు 74 గ్రామ పంచాయతీ ల్లోను, మూడు మున్సిపల్ వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి 34995 గృహాల లబ్ధిదారుల నుండి 44711 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తున్నదని చెప్పారు. ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని చెప్పారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన ప్రారంభమైన ప్రజాపాలన 481 గ్రామ పంచాయతీలు,

4 మున్సిపాలిటీలలో జరుగుతున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ ద్వారా అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. రెండవ రోజు 74 గ్రామ పంచాయతీలు, 3 మున్సిపాలిటీ వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించామని, 34995 కుటుంబాల నుండి 44711 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు.

స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు బాధ్యతగా రసీదు అందజేయడం తో పాటు ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదులు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు రెండు షిఫ్టులలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రతి ఇంటికి ప్రజాపాలన దరఖాస్తులు ఉచితంగా అందచేస్తున్నామని చెప్పారు. ప్రజలు దళారుల మోసపూరిత మాటలను నమ్మొద్దని ఆమె సూచించారు. దరఖాస్తులు నింపుటకు ప్రజల సహాయార్థం ప్రతి కౌంటర్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుతో పాటు ప్రభుత్వ యంత్రాంగపు సలహాలు, సూచనలు అందిస్తున్నట్లు చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య వార్తలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటిని నమ్మొద్దని చెప్పారు. ఎవరైనా జిరాక్స్ అవసరం ఉంటే నామమాత్రపు అంటే ప్రస్తుతం ఉన్న ధర మాత్రమే తీసుకోవాలని, అధికంగా వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదుతో పాటు సంబంధిత జిరాక్స్ కేంద్రం అనుమతులు రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిరాక్స్ కేంద్రాలపై పర్యవేక్షణ చేయాలని, ఎవరైనా ఎక్కువ వసూలు చేస్తే సంబంధిత తహసీల్దార్, ఎంపిడిఓ, ఆర్డిఓ కార్యాలయంలో పిర్యాదు చేయాలని చెప్పారు. 3వ రోజు న తేదీ 30వ తేదీన యధావిధిగా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయని ఆమె చెప్పారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న రెడ్డిపల్లి ఉపాధ్యాయుడు







సి కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ 29:చేగుంట మండలం రెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కర్రోల్ల దేవయ్య కు %ణతీ. దీతీ%. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

తేదీ.28.12.2023 న డాక్టర్ %దీ.=%. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నిర్వహించిన స్నాతకోత్సవంలో ఆయన ఆచార్య ఎం జగదీష్ కుమార్ %ఖ+జ% చైర్మన్, %ఎజ% ఆచార్య %ఖ%. సీతారామారావు చేతుల మీదుగా పట్టా అందుకున్నారు.

16.12.2023 రోజున డాక్టర్ %దీ=% అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుంచి విద్య (%జు౨బమ్ఞఅశీఅ ణవజుఖ్తీఎవత్%) విభాగంలో దేవయ్య గారికి డాక్టరేట్ రావడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ విద్యలో సమాజ భాగస్వామ్యం అనే అంశం మీద ఆచార్య శ్రీమతి చంద్రకళ (డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ ) గారి ఆధ్వర్యంలో పరిశోధన చేసి పరిశోధన పత్రంను సమర్పించడం జరిగింది. ఈ పరిశోధన కు గాను దేవయ్యకు డాక్టర్ %దీ=% అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ సమాచార సేకరణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. పరిశోధన పత్రం సమర్పణలో తనకు మార్గదర్శనం చేసిన డా.పడాల లక్ష్మణ్ గారికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. డీ.ఈ.వో అభినందన డాక్టరేట్ పట్టా అందుకున్న కర్రోల్ల దేవయ్యను జిల్లా విద్యాశాఖాధికారి ఆచార్య రాధ కిషన్ రావు గారు అభినందించారు. అలాగే రెడ్డిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగబాయి, రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయ సంఘ బాధ్యులు కూడా అభినందించారు.

## పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రజాపాలన 6 గ్యారెంటీలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి




సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) డిసెంబర్ 29:అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మండలం ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలంలోని ధర్మోజి గూడెం గ్రామంలో అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని చౌటుప్పల్ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ..

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత ఆరోగ్యశ్రీ, 10 లక్షల బీమా పథకాలను అమలు చేసిందన్నారు. మేనిఫెస్టోలోని 6 గ్యారంటీల పథకానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు ఫారానికి సంబంధిత జిరాక్స్ పత్రాలను జత చేసి అధికారులకు అందజేసి లబ్ధి పొందాలని సూచించారు. అనంతరం ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నం లావణ్య, ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ, సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవేందర్, అగ్రికల్చర్ ఆఫీసర్ నాగరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఊదరి శంకర్,అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించాలి.

ఉమ్మడి ఖమ్మం జిల్లా నోడల్ అధికారి రఘునందన్ రావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం నిర్వాహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రజా పాలన కార్యక్రమ ఉమ్మడి ఖమ్మం జిల్లా నోడల్ అధికారి రఘునందన్ రావు తెలిపారు.

శుక్రవారం ఇల్లందు మండలం, ఐ.ఎస్.పి బస్తీ గ్రామ పంచాయతీలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన ప్రత్యేక అధికారికి అనదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కార్తిక్, మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం

సి ఎస్ పి బస్తీ గ్రామ పంచాయతీ లో ప్రజాపాలన గ్రామ సభను తనిఖీ చేశారు. రిజిష్టర్లులో దరఖాస్తులు నమోదు ప్రక్రియను పరిశీలించిన ఆయన రిజిస్టర్లో నమోదులు చేసిన ప్రకారం నివేదికలు అందచేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాల కోసం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమ ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజల నుండి వచ్చే దరఖాస్తుల స్వీకరణకు గ్రామ సభలో చేసిన ఏర్పాట్లు, కౌంటర్లు, కల్పించిన మౌలిక వసతులతో పాటు మహిళలకు, వయోవృద్ధులకు, దివ్యాన్ గులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరణను పరిశీలించారు. ప్రభుత్వం అందించే పథకాలకి చేస్తున్న దరఖాస్తు పత్రానికి ఏ ఏ పత్రాలు జత చేసి అందిస్తున్నారో వాటిని పరిశీలించి ఆధార్, రేషన్ కార్డులపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. హెల్ప్ డెస్క్ లు ద్వారా దరఖాస్తు నింపుటపై అవగాహన కల్పించాలని చెప్పారు. జిల్లాలో కార్యక్రమం బాగా జరుగుతున్నదని, ఇంకా పటిష్టంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కార్తిక్, డివిజినల్ పంచాయతి అధికారి రాజీవ్ కుమార్, తహసీల్దార్ కోట రవికుమార్, ఎంపిడిఓ బాలరాజు, ఎపిఓ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు...

భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ .



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్ ),డిసెంబర్ 29,**
భద్రాచలం : రెండు రోజుల్లో 2023వ సంవత్సరం ముగిసిపోనుంది. కొత్త ఏడాదికి 2024కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి భద్రాచలం ప్రజలు సమాయాత్తమౌతున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.
న్యూ ఇయర్ వేడుకలపై భద్రాచలం పోలీసులు కొన్ని ఆంక్షలు విధించినట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 31న రాత్రి ఒంటి గంట వరకు మాత్రమే కొత్త ఏడాది వేడుకలు జరుపుకోవాలని, న్యూ ఇయర్ కు సంబంధించిన ఏదైనా కార్యక్రమం జరుపుకునేవారు ముందుగా పోలీసుల వద్ద పర్మిషన్ తీసుకోవాలని నిర్వాహకులకు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరించారు . ప్రతి కార్యక్రమం కూడా సీసీ కెమరాల పర్యవేక్షణ లోనే తప్పనిసరిగా జరగాలని ఆయన అన్నారు. మోటార్ బైక్‌ల సైలెన్సర్ తీసి వేసి ఆధిక శబ్ధం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదని , మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదని , వాహనాలపై అధిక వేగంతో, ప్రమాదకరమైన డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.
మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి భద్రాచలం పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటారాని తెలిపారు. వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాల పై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఏఎస్పీ పరితోష్ పంకజ్ హేచ్చరించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లి దండ్రులపై చర్యలు తీసుకుంటామని, యువత పై ప్రత్యేక నిఘా ఉంచుతామని ఆయన తెలిపారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని ఆయన వివరించారు. ఈ నిబంధనలు పాటించని వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పోలీసులు తెలియజేసిన నిభందనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని ప్రజలకు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ విజ్ఞప్తి చేశారు.

## న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసన

- కోర్టు ఎదుట ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలిపిన న్యాయవాదులు
- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 29:**న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి కోరారు. మహబూబ్ నగర్ జిల్లాలో న్యాయవాది లక్ష్మారెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని కోర్టు ఎదుట వాకిటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్ర బ్యాడ్జీలు ధరించి న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్షణ చట్టం ఏర్పాటు కోసం న్యాయవాదులందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం వెంటనే అరికట్టాలన్నారు. దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల రమేష్, జె శేఖర్, అల్లి స్వాతి, శ్రీకాంత్, నరసింహ, సత్యనారాయణ, జంగయ్య రాఘవేంద్ర జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవ దశకు చేరుకున్న శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల కేంద్రం లో సుమారు రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయ పనులు పూర్తి కావస్తున్నాయి తమిళనాడు కు చెందిన శిల్పులు పనులు చేపడుతున్నారు
ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఏనుగు సురేందర్ రెడ్డి, సుగంధిని దంపతులు పూర్తిగా నిర్మాణం చేపడుతున్నారు. పూర్వకాలంలో వీరి తాత స్వర్గీయ ఏనుగు రాజిరెడ్డి నిర్మించిన దేవాలయం జీర్ణోద్ధరణ జరిగినందున తిరిగి పూర్తి స్థాయిలో వీరు నిర్మాణం చేపడుతున్నారు.
వీరికి స్థానిక మాజీ జెడ్పీటిసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు కృతజ్ఞతలు తెలిపారు ఈ దేవాలయం ఈ మండలం లోనే పెద్ద దేవాలయంగా నిర్మిస్తున్నారని ప్రతి సంవత్సరం ఒక పెద్ద జాతర జరుగుతుందని తెలిపారు .

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం

**4,5,6,15, వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**




**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 29:**చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రెండవ రోజు ప్రజా పాలన కార్యక్రమాన్ని శుక్రవారం 4,5,6,15 వార్డులో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యం తిరిగి తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి అభయ హస్తం 06 గ్యారెంటీల అమలుకు రెండవ రోజు శ్రీకారం చుట్టడం జరిగినది అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్న మాటకి ఈ రోజు అమలవుతున్నటువంటి 6.గ్యారెంటీల పథకాలకు దరఖాస్తులు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదవారికి వైద్యం కోసం 10 లక్షల రూపాయలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అమలుపరిచింది అన్నారు. అదేవిధంగా 500రూ.గ్యాస్ గానీ, మహాలక్ష్మి పథకం 18-55,సం" 2500 రూపాయలు గాని, రైతు భరోసా 15వేల రూపాయలు, గాని ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం, ప్రతీ ఇంటికి 200యూనిట్ల ఉచిత కరెంట్ కోసం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి. ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులు అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, ఆర్డిఓ జగన్నాథం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మొగిలయ్య,సిఐ దేవేందర్, హెల్త్ ఆఫీసర్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటి అధ్యక్షులు సుర్వి నర్సింహ, కౌన్సిలర్స్ అంతటి విజయలక్ష్మి బాలరాజు, పోలోజు వనజ అనిల్ కుమార్, ఆలే నాగరాజు, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, మరియు వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతరాజు అచ్చయ్య,రావుల స్వామి, ఎర్రబోతు శేఖర్ రెడ్డి, సామకూర యాదయ్య,సామకూర రాజయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులను కలిసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.ఈరోజు సెక్రటరియేట్ లో తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ %ഡ%మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ని మరియు రాష్ట్ర వ్యవసాయ%ഡ%చేనేత శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల పుష్పము ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధిపై పలు అంశాలు చర్చించి త్వరలో భువనగిరి నియోజకవర్గంలో పర్యటించాలని కోరిన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

## ప్రజాపాలనలో అందరికి 6 గ్యారంటీలు అందుతాయి.

టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 29,**ఆరు గ్యారంటీ దరఖాస్తు స్వీకరణను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ప్రజల ప్రభుత్వం అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజల దగ్గరికే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు.
అర్హత ఉన్నవారందరూ దరఖాస్తు చేసుకోవచ్చునీ, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాకుండా ఉంటే బాగుండని బీఆర్ఎస్ అనుకుంటోందనీ, తొమ్మిదేళ్లలో ఒక్కరికి కూడా రేషన్‌కార్డు ఇవ్వని ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదనీ విమర్శించారు. పేదలకు పంచిన భూములను గత ప్రభుత్వం లాక్కుందని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో నిరుపేదలకు భూములు అసైన్ చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వాటిని అమ్ముకున్నారని ఆరోపించారు. గ్యారెంటీ స్కీమ్ అమలు కోసం ప్రతి గ్రామంలో కౌంటర్ ఉంటుందనీ అన్నారు. జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారనీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగా సీతారాములు సూచించారు. గత పాలకుల మాదిరి మా పార్టీలోకి వస్తేనే ఇల్లు, పెన్షన్ ఇస్తామనేది ఉండదని ఎన్నికలు అయిపోయాక రాజకీయాలు ఉండవని ప్రజలు అందరూ ప్రభుత్వానికి హక్కుదారులన్నారు.

# రిపోర్టర్ రఫీ నీ పరామర్శించిన టి జేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, కిరణాలు తెలుగు దినపత్రిక విలేఖరి మహమ్మద్ రఫీ ఇటీవల బైక్ పై వెళుతుండగా ప్రమాదానికి గురయ్యారు
విషయం తెలిసిన వెంటనే తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ మరియు జిల్లా కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.
ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య , జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివ తదితరులు పాల్గొన్నారు.

# కుళ్ళిపోయిన మహిళా మృతదేహం



**సి కె న్యూస్ చేగుంట .రిపోటర్ కొండి. శ్రీనివాస్. డిసెంబర్ :**ఉమడి చేగుంట. మండల్ నార్సింగ్.పరిధిలోని వల్లూరు అడవి ప్రాంతంలో గుర్తుతెలియని, పూర్తిగా కుళ్ళిపోయిన మహిళా మృతుదేహాన్ని నార్సింగ్ పోలీసులు గుర్తించారు, అడవిలో మహిళా మృతుదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందగా, క్లూస్ టీం సహాయంతో మహిళా మృతి దేహంగా గుర్తించారు, వల్లూరు గ్రామ సర్పంచ్ ఫిర్యాదు మేరకు అడవి ప్రాంతంలోని 44వ జాతీయ రహదారి కల్వర్టు కింద మహిళ మృతదేహం ఉన్నట్టు గుర్తించారు, ఆమె వయసు 29నుండి 35 సంవత్సరాల మహిళగా గుర్తించారు,5,2నుంచి 5-4 అడుగుల ఎత్తు ఉంటుందని,పింక్ కలర్ చీర,జాకెట్ కట్టుకొని ఉందని గుర్తించారు, ఆమెకు కళ్లద్దాలు జోడి చేతి గాజులు కూడా ఉన్నాయని తెలిపారు, పోలీసుల సమాచారం మేరకు సుమారు నెలకితమే ఈ సంఘటన జరిగి ఉంటుందని వారన్నారు, ఇటీవల కాలంలో వివిధ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసులు, ఇతరాత్ర కేసులు పరిశీలించి చనిపోయింది ఎవరో గుర్తుపట్టున్నట్లు పోలీసులు తెలిపారు, మృతుహానికి సంబంధించిన వివిధ భాగాలను సేకరించి మృతుదేహాన్ని రామయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు, ఈ మేరకు నార్సింగ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో రామయంపేట్ సి ఐ లక్ష్మణ్ బాబు, నార్సింగ్ ఎస్ఐ, ఫోరే నిక్స సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర వేడుకలు చేసుకునే ప్రతి ఒక్కరికీ వెంకటాపురం పోలీసువారి హెచ్చరిక...



**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్.డిసెంబర్ 29.**వెంకటాపురం మండలం లోని పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా పట్టుబడినట్లయితే వారిపై కఠినమైన చర్యలు(వెంకటాపురం సిఐ బండారి కుమార్.నూతన సంవత్సర వేడుకలు సెలబ్రేషన్ చేసుకునే ప్రతి ఒక్కరు పోలీసు వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలని వెంకటాపురం సీఐ బండారి కుమార్ మండల ప్రజలకు తెలియజేశారు.
మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను నడపరాదని అదేవిధంగా 18 సంవత్సరాలు లోపు పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని తెలియజేశారు.
మైనర్లు వద్ద ద్విచక్ర వాహనాలు చూసినట్లయితే అట్టి ద్విచక్ర వాహనాలను పోలీసు నిబంధన ప్రకారం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరుగుతుందని ఆపై భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని ద్విచక్ర వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.
అదేవిధంగా న్యూ ఇయర్ సెలబ్రేషన్ జరుపుకునే ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో మాత్రమే కేక్ కటింగ్ చేసుకొని సెలబ్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు.ఆకతాయిలు ఎవరైనా రోడ్లపై కేక్ కటింగ్ లు చేసి పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా బైక్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి......టిఎస్ యూటీఎఫ్




**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 29 :**తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కాలమానిని టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఏడేళ్ళు గా పదోన్నతులు,నాలుగు ఏళ్ళుగా బదిలీలు లేక తీవ్ర ఆవేదనకు గురైతున్నారని వెంటనే షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. విద్యారంగ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఐదు గ్యారెంటీ పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవాలి...

**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి**




**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 29**

ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఐదు గ్యారెంటీ పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి. వీరారెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామంలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ....సంక్షేమ అభివృద్ధి పథకాలు అందరికి అందాలనే ఉద్దేశ్యంతో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం అర్హులైన ప్రతి ఒక్కరి నుండి ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని, అందుకోసం ఏర్పాట్లు చేయడం జరిగిందని, రోజుకు రెండు గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గ్రామ సభల ఏర్పాటుతో తగిన కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఐదు గ్యారెంటీ పథకాలపైనే కాకుండా ఇతర అంశాలపై కూడా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని, వ్రాయలేని వారి కోసం హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తు స్వీకరించిన తదుపరి వెంటనే రశీదు ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో తొలుత ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశ్యం తెలియచేసే ముఖ్యమంత్రి సందేశం చది వినిపించడం జరిగింది. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, తహాశీలుదారు శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ భిక్షపతి, భారతమ్మ, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నాయికోటి రవి జన్మదిన వేడుకలు...





**కుత్బుల్లాపూర్ డిసెంబర్30సి కె న్యూస్ :** సూరారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయుకులు నాయికోటి రవి జన్మదిన వేడుకలు తోటి మిత్రుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు తోటి మిత్రులు తో పాటు కలిసి నాయికోటి రవి జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంతోషాన్ని పంచుకున్నారు.

ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా ఎప్పటికి ఇలాగే కలిసి నిర్విరామంగా కృషి చేస్తున్న మిత్రుడు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తన కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్ళు సంతోషంగా జీవించాలని అన్నారు. కాలక్రమేణా విధి నిర్వహణలో మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ దాసరి శివ ,యార్కళ్ రాజు , పరుసరం ,మల్లారెడ్డి , ప్రవీణ్ యాదవ్ , టిల్లు ,సాహిత్ రెడ్డి , రాజు , సాయి ,కిరణ్ , ఊపేందర్ , మున్నా , రౌతు పవన్ , రమేష్ నాయుడు తడితురులు పాల్గున్నారు.

# అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలను సమర్పించాలి....



కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేశ్ కుమార్



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 29 :**అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను రీకన్సిలేషన్ చేసి కేంద్ర ఎన్నికల కమీషన్ కు సమర్పించడం జరుగుతుందని జిల్లాకు నియమించబడిన కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ. భాస్కరరావు,జిల్లా సహకార అధికారి, జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి ఎన్. శ్రీనివాసరావు లతో కలిసి కలెక్టరేటులోని కాన్ఫరెన్స్ హాలులో గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు,ప్రతినిధులతో సమావేశమై ఎన్నికల ఖర్చుల వివరాలను పరిశీలించారు. అభ్యర్థులు ఎన్నికల వ్యయాన్ని వారు నామినేషన్ వేసిన తేదీ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 3 వ తేదీ వరకు అయిన ఫైనల్ ఖర్చు వివరాలను ముప్పది రోజులలో సమర్పించాలని, వాటిని పరిశీలించి కేంద్ర ఎన్నికల కమీషన్ కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి అభ్యర్థులు తమ పూర్తి ఫైనల్ ఖర్చుల వివరాలను అందచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో భువనగిరి నియోజక వర్గ అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ వెంకటరెడ్డి,ఆలేరు నియోజక వర్గ అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ క్రాంతి,తదిరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమం పకడ్బందీ ఏర్పాట్లతో ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరణ....



జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు



**సికే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 29**

ప్రజాపాలన కార్యక్రమం పకడ్బందీ ఏర్పాట్లతో ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు తెలిపారు. శుక్రవారం నాడు ఆయన భూదాన్ పోచంపల్లి మండలం శివారెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించబడిన ప్రజాపాలన కార్యక్రమానికి హాజరై దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఐదు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీ ఏర్పాట్లతో ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నట్లు తెలిపారు. నిన్న 28 వ తేదీన మొదలైన ఈ ప్రజాపాలన కార్యక్రమం వచ్చే జనవరి 6 వ తేదీ వరకు నిర్వహించబడుతుందని, ఎవరైనా దరఖాస్తులు అందించేందుకు రాలేకపోతే ఆందోళన చెందనవసరం లేదని, గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఒక కౌంటర్ ఏర్పాటుతో దరఖాస్తులు తీసుకొంటామని, 6 వ తేదీ వరకు కూడా ఎవరైనా దరఖాస్తు ఇవ్వలేకపోతే సంబంధిత తహశీలుదారు కార్యాలయం,మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇవ్వవచ్చునని తెలిపారు. దరఖాస్తు నింపలేని వారి కోసం హెల్ప్ డెస్క్ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీలుదారు వీరాబాయి, గ్రామ సర్పంచ్ మంజుల మహిపాల్ రెడ్డి, ఎంపిటిసి అమృత, అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీల పథకాలు అందుతాయి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్ ఎం మండలంలోని పల్లెర్ల గ్రామంలో

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారెంటిల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పల్లెర్ల గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలతో ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండో రోజు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలు పెంచుతూ అమలు చేశామని గుర్తు చేశారు మిగిలిన గ్యారెంటీలు సైతం అమలు చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు అభయ హస్తం దరఖాస్తు ఫామ్ అధికారులు ఇస్తారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీల పథకాలు అందుతాయి అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని 100% విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా స్పెషల్ ఆఫీసర్ రాజారామ్ ఎంపీడీవో నిరంజన్ ఆర్ ఐ యాదగిరి సెక్రటరీ నరేష్ సర్పంచ్ నాయిని నర్సింహా రెడీ ఎంపీటీసీ మల్లారెడ్డి ఉపసర్పంచ్ స్వరూప రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ నర్సింహా వార్డ్ మెంబర్లు లోడి వెంకన్న సోలిపురం నర్సింహారెడ్డి పెద్దగాని వెంకన్న గౌడ్ అండాలు అంగన్వాడీ టీచర్లు అండాలు మాధవి భాగ్యమ్మ ఆశ వర్కర్లు చంద్రకళ కవిత ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ నల్లారెడ్డి ఉపాధ్యక్షులు సంఘపాక నర్సింహా ఎల్లయ్య లింగస్వామి లోడీ నరేష్ రాజు సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ సంజీవ జంగులు రాజశేఖర్ గుణవేణి నవీన్ మోత్కూర్ నవీన్ గోపినాథ్ మచ్చగిరి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు






# 'డంకీ', 'సలార్'.. అయినా తగ్గని 'యానిమల్' కలెక్షన్స్!

నార్త్ లో యానిమల్ హవా ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ వీకెండ్ డంకీ, సలార్ వంటి భారీ సినిమాలో విడుదలైనా కూడా హిందీలో యానిమల్ మూవీ డీసెంట్ కలెక్షన్స్ తో దూసుకుపోతోంది. సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో బాలీవుడ్ స్టార్ రన్బీర్ కపూర్ నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని పలు రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హిందీలో రూ.460 కోట్లకు పైగా కలెక్షన్స్ అందుకున్న ఈ సినిమా ఇప్పుడు 500 కోట్లకి అతి చేరువలో ఉంది. ప్రస్తుతం బాక్సాఫీస్ దగ్గర డంకీ, సలార్ వంటి సినిమాలు ఉన్నప్పటికీ యానిమల్ డీసెంట్ రన్ తో 500 కోట్ల క్లబ్ లో చేరేందుకు సిద్ధంగా ఉంది. ఈ వీకెండ్ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రెండు బడా సినిమాలు రిలీజ్ అయిన విషయం తెలిసిందే. బాలీవుడ్ నుంచి షారుక్ ఖాన్ నటించిన డంకి, టాలీవుడ్ నుంచి ప్రభాస్ సలార్.. ఈ రెండు సినిమాలు ఒక్కరోజు గ్యాప్ తో బాక్సాఫీస్ వద్ద పోటీకి దిగాయి. ఈ బడా సినిమాలు విడుదలవుతున్న నేపథ్యంలో



యానిమల్ థియేట్రికల్ రన్ కి బ్రేక్ పడుతుందని ట్రేడ్ నిపుణులతో సహా అందరూ భావించారు.

కానీ ఎవరు ఊహించని విధంగా హిందీలో సలార్, డంకీ కి వంటి సినిమాలు ఉన్నప్పటికీ యానిమల్ డీసెంట్ కలెక్షన్స్ ని రాబట్టింది. అంతేకాకుండా ఇదే వారంలో 500 కోట్ల మార్క్ ని అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. యానిమల్ ఇప్పటివరకు 478 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. నిన్న షారుఖ్ ఖాన్ డంకీ తో పోటీ ఉన్నప్పటికీ యానిమల్ ఇండియా వైడ్ గా ఏకంగా 2 కోట్ల నెట్ కలెక్షన్స్ ని అందుకుంది. దీన్ని బట్టి నార్త్ లో యానిమల్ హవా ఇంకా కంటిన్యూ అవుతుందని నిస్సందేహంగా చెప్పొచ్చు. యానిమల్ కి ఇతర సినిమాల నుంచి పోటీ ఉన్నప్పటికీ ఈ వీకెండ్ లో కచ్చితంగా 500 కోట్లు క్రాస్ చేస్తుందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. ఎందుకంటే ఎలాగో క్రిస్మస్, న్యూ ఇయర్ సెలవులు ఉండడంతో ఈ సినిమా ఈజీగా 500 కోట్ల క్లబ్ లో చేయడం గ్యారెంటీ అని చెప్తున్నారు. మరో 22 కోట్ల నెట్ కలెక్షన్స్ వస్తే కేవలం హిందీ వెర్షన్ లోనే యానిమల్ 500 కోట్ల క్లబ్ లో చేరి ఈ రికార్డు క్రియేట్ చేసిన ఐదో సినిమాగా నిలుస్తుంది. ఇప్పటివరకు బాహుబలి 2, పఠాన్, గదర్ 2, జవాన్.. ఈ నాలుగు సినిమాలు మాత్రమే హిందీలో 500 కోట్లు కలెక్ట్ చేశాయి. ఇక యానిమల్ కూడా ఈ లిస్టులో చేరుతుందేమో చూడాలి.



మృణాల్ ఠాకూర్ యొక్క మంత్రముగ్ధుల ను చేసే సాంప్రదాయ అవతా



సన్నీ లియోన్ పూర్తిగా నలుపు రంగు దుస్తులలో అద్భుతమైన

# చిల్లీ కన్నా ఘాటుగా జాన్వీ అందం



అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది జాన్వీ కపూర్. ఈ అందాల భామ తన తొలి సినిమా ధడక్ తో హిట్ కొట్టేసింది. ఆ తర్వాత పలు హిందీ చిత్రాల్లో నటిస్తూ బిజీ అయ్యింది. తన తండ్రి ప్రోత్సాహంతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తోంది. కథకు తగిన పాత్రలు ఎంచుకుంటూ.. అందంతో పాటు, నటనతో కూడా అభిమానులను సంపాదించుకుంది. ఎవరూ ఊహించని విధంగా.. తెలుగులో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ తో నటించే ఛాన్స్ కొట్టేసింది జాన్వీ. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేస్తున్న దేవర మూవీలో జాన్వీనే మెయిన్ హీరోయిన్. ఈ సినిమాలో జాన్వీ మత్స్యకారుడి కూతురిగా కనిపించనుంది. తంగం పాత్రలో నటిస్తోంది. ఈ సినిమాపైనే ఈ బ్యూటీ ఫోకస్ అంతా.తన తెలుగు సినిమా డెబ్యూను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది జాన్వీ కపూర్. దేవర కోసం ఇటీవల బాలీవుడ్ సినిమాలను కూడా తగ్గించుకుంది. సినిమాల సంగతి పక్కన పెడితే జాన్వీ కపూర్ కు సోషల్ మీడియాలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. డైలీ ఫొటోలను పోస్ట్ చేస్తుంటుంది. జాన్వీ కపూర్ లేటెస్ట్ గా సోషల్ మీడియాలో మరోసారి హీట్ పెంచింది. రెడ్ కలర్ ఫుల్ టైట్ డ్రెస్ లో దిగిన ఫొటో షూట్ ను పోస్ట్ చేసింది. రెడ్ అండ్ వెట్ థీమ్తో ఈ ఫొటో షూట్లో సూపర్ పోజులిచ్చింది. సీజన్ గ్రీటింగ్స్ అంటూ ఈ ఫొటోలకు క్యాప్షన్ పెట్టింది. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇలా పోస్ట్ చేసిందో లేదో లైక్ల వర్షం కురిపిస్తున్నారు అభిమానులు. జాన్వీ పిక్స్ కు ఫైర్ ఎమోజీలతో ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రెడ్ చిల్లీ కన్న ఘాటుగా ఉన్నావంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక ఈ బ్యూటీ త్వరలోనే పెళ్లి చేసుకోబోతుందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. శిఖర్ పహారియాతో ఆమె డేటింగ్ చేస్తున్నట్లు టాక్. మరికొన్ని నెలల్లో వీరి వివాహం జరగనుందట. ఈ జంట కొన్ని రోజుల కింద మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని మహాకాళేశ్వర దేవాలయాన్ని దర్శించుకుంది. దీనికి సంబంధించిన పిక్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. చూడాలి మరి జాన్వీ పెళ్లి వార్తల్లో నిజం ఎంతో.